# 'ఆధార్ కార్డుతో సామాన్యుడి భద్రతకు ముప్పు'

సోమాజీగూడ, జూలై 31 (టీన్యూస్) : సామాన్యుడి స్వేచ్ఛా, స్వాతంత్రాన్ని ఆధార్‌కార్డులను జారీ చేసే విధానం ద్వారా కోల్పోవాల్సి వస్తుందనిడెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ డైరెక్టర్ సతీష్ పేర్కొన్నారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆధార్‌కార్డుల్లో సేకరిస్తున్న విలువైన సమాచారాన్ని, వేలి ముద్రలు కనుపాపల ఐరిస్ తదితర వివరాలు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళతున్నాయన్నారు. దీని ద్వారా దేశ భద్రతకు భవిష్యత్తుకు ప్రమాదం ఉందన్నారు. ఈ వివరాలు ఉన్మాదుల చేతుల్లోకి వెళితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు. చెయ్యని తప్పుకు కూడా సామాన్యులు శిక్ష అనుభవించాల్సి వస్తుందని అన్నారు. ఆధార్ ద్వారా వ్యక్తి యొక్క స్వేచ్ఛను పూర్తిగా హరించడమేనని పేర్కొన్నారు. తన వ్యక్తిగత విషయాలను ఎవరి చేతుల్లోకి వెళుతున్నాయో తెలుసుకోలేని నిస్సహాయ పరిస్థితిని ప్రభుత్వం కల్పించిందని విమర్శించారు. ఇలాం టి వ్యక్తిగత వివరాలు సేకరించే కార్డులను విదేశాల్లో రద్దు చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఆధార్ కార్డుల ద్వారా సేకరిస్తున్న వివరాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీన్ని పౌర ఉద్యమంగా తీసుకువెళతామని అన్నారు.

• 'తెలంగాణ సంస్కృతికి నిదర్శనం'